క్లుప్తంగా

ఘనంగా పోలిపల్లెమ్మ పండగ



పోలిపల్లెమ్మను దర్శించుకుంటున్న మంత్రి అమర్‌నాథ్

మునగపాక : మండలంలోని కొత్త నాగవరంలో పోలిపల్లెమ్మ తల్లి పండగ మంగళవారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్, గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్‌ను మాజీ ఎంపీపీ దాసరి గౌరీలక్ష్మి అప్పారావు దంపతులు ఘనంగా సత్కరించారు.

కీటక జనిత వ్యాధుల నివారణకు చర్యలు



గంటవానిపాలెంలో స్ప్రేయింగ్ చేస్తున్న దృశ్యం

మునగపాక : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అనకాపల్లి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసరావు కోరారు. మండలంలోని గంటవానిపాలెం గ్రామంలో జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణలో భాగంగా మంగళవారం ఇంటింటికీ వెళ్లి ఆల్ఫా సైప్రోమెట్రిన్ ద్రావణాన్ని పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధుల నివారణకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. సర్పంచ్ కోన వెంకటలక్ష్మి, ఎంపీహెచ్ఈవో వై.కృష్ణ, ఎంఎల్‌హెచ్‌పీ సౌజన్య, ఏఎన్ఎంలు వెంకటలక్ష్మి, పార్వతి , వైద్య సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

వడగాడ్పులతో అవస్థలు

రాంబిల్లి : ఎండలకు వేడిగాలులు తోడవడంతో మంగళవారం మండలవాసులు అవస్థలు పడ్డారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 నాలుగు గంటల వరకు ఎండ తీవ్రత, వేడిగాలులు కొనసాగాయి. ఉపాధి కూలీలు, రైతులు ఇబ్బందులు పడ్డారు. రోడ్లు నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి.

ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు



హరిపాలెంలో ఖరీఫ్ ప్రణాళికపై రైతులతో సమావేశమైన సిబ్బంది

అచ్యుతాపురం(అనకాపల్లి): రైతులు రసాయనేతర ఎరువులను వ్యవసాయ సాగులో వినియోగించాలని, ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరించాలని యలమంచిలి ఏపీఎం చినతల్లి అన్నారు. అచ్యుతాపురం మండలంలోని హరిపాలెంలో ఖరీఫ్ ప్రణాళికలో భాగంగా స్థానిక రైతులతో ఆమె మాట్లాడారు. వెలుగు సీసీ వల్లీ, ఎ. నాయుడుబాబు తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఆధార్ శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

కోటవురట్ల: మొబైల్ ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఈ నెల 18 నుంచి 26వ తేదీ వరకు మొబైల్ ఆధార్ శిబిరాలను నిర్వహించనున్నట్టు తెలిపారు. 18, 19 తేదీలలో లింగాపురం, పి.కె.పల్లి గ్రామాలలో, 20న తంగేడు, పి.కె.పల్లి, 25, 26 తేదీలలో బి.కె.పల్లి, బోడపాలెం గ్రామాలలో ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు. ఆధార్‌లోని మార్పులు, చేర్పులు వంటి అంశాలకు సంబంధించి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601

పేదలకు వరంలా ప్రభుత్వ పథకాలు

పాయకరావుపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి, పేదల పెన్నిధి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెడుతున్న అనేక పథకాలతో ప్రజలు సంక్షేమంగా వున్నారని, అందుకు నిదర్శనం లబ్ధిదారులు వ్యక్తం చేస్తున్న ఆనందమే అని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. ఆయన మంగళవారం మండలంలో గల వెంకటనగరం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి, ప్రభుత్వ పథకాలు పొందుతున్న తీరు, పథకాల్ని ప్రభుత్వం అమలు చేస్తున్న విధానం పై గ్రామస్తులను, లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. పథకాలు విడుదలలో ఏమైనా సమస్యలు, లోపాలు వున్నాయా అని లబ్ధిదారులను అడిగి తెల్సుకున్నారు. పథకాలు పొందే విధానంపై కూడా ఆరా తీశారు. మత్స్యకారుల జీవన విధానం, వారి ఉపాధి అవకాశాలను అడిగి తెల్సుకున్నారు. ప్రస్తుతం చేపల వేట నిషేధ సమయంలో మత్యకార భరోసా పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ తమకు అందుతున్న పథకాల లబ్ధిపై ఎమ్మెల్యే ఎదుట సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ప్రజలు, లబ్ధిదారులు అనుమతి మేరకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఫోటోతో వున్న స్టిక్కర్లను అతికించారు. అనంతరం గ్రామంలో సంక్షేమ పథకాలతో వున్న బ్రోచర్లను పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలు యథా ప్రకారం కొనసాగాలంటే మనందరం మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డికే ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను, లబ్ధిదారులను కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, జిల్లా పబ్లిక్ వింగ్ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, పాయకరావుపేట ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, సచివాలయ మండల కన్వీనర్ బొలిశెట్టి శ్రీను, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల అమలుపై లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



తిమ్మరాజుపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న సచివాలయ కన్వీనర్ జగన్



కైలాసపట్నంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డీవీఎస్ఎన్ రాజు

మునగపాక : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తిమ్మరాజుపేట సచివాలయ కన్వీనర్ కాండ్రేగుల జగన్ తెలిపారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వలంటీర్లు, గృహ సారథులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావడం ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగుతాయన్నారు. 5 ప్రశ్నలకు ప్రజల నుంచి సమాధానాలు నమోదు చేయడంతోపాటు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతో కూడిన స్టిక్కర్‌ను అంటించారు. అలాగే 8296082960 ఫోన్‌నెంబరుకు మిస్డ్‌కాల్స్ ఇప్పించారు. ఎంపీటీసీ శరగడం అప్పల నరసమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సంక్షేమ పాలన కోసం జగన్ మళ్లీ రావాలి

కోటవురట్ల: ముఖ్యమంత్రి జగన్ మీకు మంచి చేస్తున్నారా..ఆయన పరిపాలన ఎలా ఉంది..సంక్షేమ పథకాలు అందుతున్నాయా..మీ కుటుంబానికి ఎంత మేర లబ్ధి కలుగుతోంది. సంక్షేమ పథకాలు కొనసాగించాలా..వద్దా అంటూ మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. కై లాసపట్నంలో జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ ప్రతీ కుటుంబంతో మాట్లాడి వారి అభిప్రాయం తెలుసుకున్నారు. ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది. ఇంకా ఏమైనా మార్పులు చేయాలా వంటి అంశాలను వారిని అడిగారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నారన్నారు. ప్రచారం లేకుండా, హడావుడి చేయకుండా సంక్షేమాన్ని క్యాలెండర్ ప్రకారం అందిస్తున్నారన్నారు. గతంలో ఎపుడూ ఇంతలా ప్రజల అవసరాలను గుర్తించిన నాయకుడు లేరన్నారు. ఓ కుటుంబ పెద్దలా, అన్నలా, మావయ్యలా ఆర్థికంగా ఆసరా కల్పిస్తూ విద్య, వైద్యం అందిస్తున్నారన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందాయని, ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా వైద్యం అవసరమైన కుటుంబం చెంతకు డాక్టరునే పంపిస్తున్నారన్నారు. ఇంత కంటే మరింత మెరుగైన పాలన కోసం మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెన్నాడ నూకరత్నం, ఎంపీటీసీ శానాపతి రమణ, వైఎస్సార్ సీపీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, సిద్ధాబత్తుల నాగేశ్వరరావు, చామంతుల శ్రీనివాసరావు, పి.రాంబాబు, ఎ.వరహాలు, మేడిశెట్టి నానాజీ, వెంకట్, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు వి.వెంకటలక్ష్మి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు సీఎం జగన్ ఘనతే

గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

యలమంచిలి : రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు (కన్నబాబురాజు) అన్నారు. మంగళవారం యలమంచిలి పట్టణంలో ధర్మవరం ఎస్సీ కాలనీ క్లబ్ రోడ్డు వద్ద నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమ పథకాలు గురించి కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు , గృహసారథులు, వలంటీర్లు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబురాజు మాట్లాడుతూ పార్టీలు, కుల , మతాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. చంద్రబాబునాయుడు తన హయాంలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి శూన్యమని జన్మభూమి కమిటీల అవినీతితో దోపిడీకి పాల్పడ్డారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందజేయడంలో అవినీతికి తావులేకుండా ప్రజల ఖాతాల్లోకి నేరుగా నగదు బదిలీ అవుతోందని తెలిపారు. 2024 ఎన్నికల్లో ప్రజా మద్దతు వైఎస్సార్‌సీపీదేనని అన్నారు. యలమంచిలి పట్టణంలో భారీ తాగునీటి పథకం నిర్మించి ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పట్టణంలో మురుగు నీటితో నిండిన చెరువులను మంచి నీటి సరస్సుల్లా తయారు చేయించి వాటి చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేసి ప్రజావసరాలకు అణుగుణంగా తీర్చిదిద్దుతున్నామని, మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ సంకల్పంలో భాగంగా పచ్చదనం పరిశుభ్రతపై చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ధర్మవరంలో లబ్ధిదారులు కొంత మంది ఎమ్మెల్యే కన్నబాబురాజుకు సమస్యలు విన్నవించుకున్నారు. వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరావు, అర్రెపు గుప్త, ఎంపీపీ బోదెపు గోవింద్, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, కౌన్సిలర్లు దూది నరసింహమూర్తి, పిట్టా సత్తిబాబు, కొఠారు కొండబాబు, కర్రి శివ, మున్సిపల్ కమిషనర్, తోట కృష్ణవేణి, తహసీల్దారు రాణీ అమ్మాజీ, ఎంపీడీవో ప్రసాదరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

ఉత్సాహంగా 'మా నమ్మకం నువ్వే జగన్'



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు స్వామి సత్యనారాయణ



రాజుకోడూరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వెంకటరావు

మునగపాక : మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం వేగవంతమయ్యేలా చూడాలని జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ కోరారు. మండలంలోని నాగులాపల్లి పీఏసీఎస్ ఆవరణలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అలాగే రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించాల్సి ఉందన్నారు. ఇప్పటికే ప్రజల నుంచి ఈ కార్యక్రమం ద్వారా మంచి ఆదరణ ఉందన్నారు. పార్టీ శ్రేణులు సచివాలయ కన్వీనర్లు,వలంటీర్లు,గృహ సారథులు ఈ కార్యక్రమాన్ని యజ్ఞంలా చేపట్టాలన్నారు. ఎంపీటీసీ మళ్ల కాశీ సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్ జామి చినమ్మలు,ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,వైస్ ఎంపీపీ చిందాడ దేవి,సచివాలయ మండల కన్వీనర్ పాలిమేర గణేష్,పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిలు మళ్ల ఉమామహేశ్వరరావు,కోనపల్లి రామ్మోహనరావు,పార్టీ నేతలు ముచ్చకర్ల సత్యనారాయణ,బొడ్డేడ బుజ్జి పాల్గొన్నారు.

రాంబిల్లి: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ప్రజాదరణ లభిస్తుంది. మంగళవారం సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ సంబంధిత ప్రశ్నలు అడిగి వివరాలు నమోదు చేశారు. సంక్షేమ పథకాలు అందుకుంటున్న లబ్ధిదారులు జగనన్నపై తమ నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు.

పాడి రైతులకు సౌకర్యాలు కల్పిస్తాం

విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద కుమార్



మడుతూరు పాలసేకరణ కేంద్రం వద్ద డెయిరీ చైర్మన్‌కు పుష్ప గుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): విశాఖ డెయిరీ పరిధిలోని పాల సరఫరా దారులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన అచ్యుతాపురం మండలంలోని మడుతూరులోని విశాఖ డెయిరీ పాల సేకరణ కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా రైతులతో మాట్లాడారు. రైతుల వినతి మేరకు పొలాలకు వెళ్లే మార్గానికి గ్రావెల్ రోడ్డు వేయిస్తామని, శ్మశాన వాటికలోని షెడ్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. డెయిరీ డిప్యూటీ జనరల్ మేనేజర్ పాండ్య రాజన్, డెయిరీ సీనియర్ మేనేజర్ చుక్కా సోమునాయుడు, అచ్యుతాపురం యూనిట్ మేనేజర్ పడాల గుర్నాథరావు, సీనియర్ సూపర్‌వైజర్ మూర్తి, స్థానిక సంస్థ అధ్యక్షుడు శనివాడ ఆనంద తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు సత్వరం పూర్తి చేయాలి

హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే బాబూరావు

పాయకరావుపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణాలను లబ్ధిదారులు సత్వరమే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అధికారులను ఆదేశించారు. పట్టణంలో గల పంచాయితీ రాజ్ అతిథి గృహంలో నక్కపల్లి, పాయకరావుపేట మండలాలకు చెందిన హౌసింగ్ అధికారులు, రెవెన్యూ, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. పాయకరావుపేట మండలంలో గల 24 గ్రామాల లబ్దాదారులకు గాను 19 చోట్ల లేఅవుట్‌లు వేయగా 2807 మందికి ఇళ్ల స్థలాలను కేటాయించారు. వీరిలో 233 మంది మాత్రమే ఇళ్ల నిర్మాణం పూర్తి చేశారు. 691 ఇళ్లు వివిధ స్థాయిల్లో ఉన్నాయి. 1254 ఇళ్లు పునాదుల స్థాయిలో వున్నాయని హౌసింగ్ ఏఈ వై.ప్రతాప్ సభ దృష్టికి తీసుకొచ్చారు. సత్వరమే ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏమైనా సమస్యలు వుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు హౌసింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు చేపట్టకపోతే లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలను రద్దుచేసి, వేరొకరికి కేటాయించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. జగనన్న కాలనీల్లో రోడ్డు నిర్మాణం చురుగ్గా చేపట్టాలని, విద్యుత్ సదుపాయం కూడా పూర్తి స్థాయిలో కల్పించాలని అధికారులను ఆదేశించారు. నక్కపల్లి మండలంలో లబ్ధిదారులకు హౌసింగ్ నిర్మాణ సామాగ్రి ఇనుము, సిమ్మెంట్, ఇసుక లబ్ధిదారులకు చేరడం లేదని హౌసింగ్ ఏఈ అప్పలరాజును రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అడిగారు. ఈ విషయమై పూర్తి స్థాయిలో విచారణ చేయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే స్పందించి వెంటనే నివేదిక అందించాలని ఏఈని ఆదేశించారు. నక్కపల్లి మండలంలో 33 గ్రామాలకు 37 చోట్ల లేఅవుట్ వేయగా, 2618 మంది లబ్ధిదారులకు 501 మంది ఇళ్ల నిర్మాణం పూర్తి చేసారన్నారు. 1505 ఇళ్ల వివిధ దశల్లోను, 91 మంది నిర్మాణం ప్రారంభించ లేదని హౌసింగ్ ఏఈ అప్పలరాజు సభ దృష్టికి తీసుకొచ్చారు. లబ్ధిదారులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ఇనుము, సిమ్మెంట్, ఇసుక సరఫరా చేయాలని, బిల్లులు పెట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

అధికారులు గతంలో జియోటాగింగ్ చేసిన ఇళ్లకు బిల్లులు పెట్టలేదని కొందరు నాయకులు సభ దృష్టికి తీసుకొచ్చారు. నక్కపల్లి మండలంలో చురుగ్గా ఇళ్ళు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ నీరజను ఎమ్మెల్యే ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ బి.కూర్మినాయుడు, డీఈ పి.విజేయుడు పాయకరావుపేట, నక్కపల్లి మండలాల పార్టీ అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, పాడగట్ల పాపారావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, జి.కాసులమ్మ, తహసీల్దార్ కె.జయప్రకాష్, హౌసింగ్ ఏఈలు అప్పలరాజు, వై.ప్రతాప్, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, పార్టీ పట్టణ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, ఎంపీడీవో సాంబశివరావు, దనిశెటిబుజ్జి, జగతా శ్రీను, హౌసింగ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

పెట్రోల్ బంక్, విద్యాసంస్థల్లో మాక్ డ్రిల్

యలమంచిలి : అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు వాటి నివారణకు ఏ చర్యలు తీసుకోవాలో అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. మంగళవారం యలమంచిలి పట్టణంలో పెంట్రోల్ బంక్‌లు, విద్యాసంస్థలు షాపింగ్ మాల్స్ వద్ద మాక్ డ్రిల్‌లో భాగంగా గ్యాస్ సిలిండర్ నుంచి గ్యాస్ లీకేజి వల్ల మంటలు చెలరేగిన సందర్భంలో దానిని ఎలా ఆర్పాలో విద్యార్థులతో ప్రయోగాత్మకంగా చేయించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి రాంబాబు మాట్లాడుతూ సాధారణంగా వేసవి సమయంలోనే అగ్ని ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయని, ఈ నేపథ్యంలో అగ్ని ప్రమాదాల తీవ్రత తగ్గించి ప్రాణాలు, ఆస్తులను కాపాడుకునేందుకు అగ్నిమాపక శాఖ మాక్ డ్రిల్ తో ప్రజలను అప్రమత్తం చేస్తుందని అన్నారు. ఇందుకు ఈ నెల 14 నుంచి 20 తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తోందని, ముందు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాథమిక దశలోనే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చునని తెలిపారు. అగ్నిమాపక అధికారి రాంబాబు ఆధ్వర్యంలో సిబ్బంది యలమంచిలి పట్టణంలో పలు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహిస్తూ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.



పెట్రోల్ బంక్ వద్ద ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారులు

కేజీబీవీ ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

నక్కపల్లి : మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరబోయే బాలికలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వై.త్రివేణి సూచించారు. మంగళవారం ఆమె నక్కపల్లిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పలువురి తల్లిదండ్రులను కలిసి కేజీబీవీ కళాశాలలో విద్యార్థినుల ప్రగతి, వారికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు వివరించారు. కళాశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించారు. 6,7,8 తరగతులతోపాటు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉన్న ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలయిందని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనాథలు, డ్రాపౌట్లు పేద వెనుకబడి, మైనార్టీ వర్గాల బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినుల వివరాలు సేకరించి వారి ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులను కలిసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కన్యాకుమారి, స్వర్ణలత, లక్ష్మి పార్వతి, శ్రీదేవి, అమ్మాజీలతోపాటు నక్కపల్లి హైస్కూలు తెలుగు ఉపాధ్యాయుడు ఎస్.వి.ఎస్ ఆచార్యులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్

జగనన్నకు పూర్తి మద్దతు

నక్కపల్లి : మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమానికి పూర్తి మద్దతు లభిస్తోంది. మంగళవారం మండలంలో డొంకాడ వైస్ ఎంపీపీ వీసం నానాజీ, సర్పంచ్ చందిన కొండలరావు, సీతంపాలెంలో సర్పంచ్ గొర్ల విజయలక్ష్మి, సచివాలయ కన్వీనర్ నాగ అప్పలరాజు, పెద దొడ్డిగల్లు, పెద బోదిగల్లంలో ఎంపీటీసీ గొర్ల దుర్గ, సచివాలయ కన్వీనరు గొర్ల గోవిందు, చినతీనార్లలో సర్పంచ్ ఎరిపల్లి ముసలయ్య గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు అందుతున్న పథకాల వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పనితీరుపై వారు చెప్పిన వివరాలను ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేసుకున్నారు. అనంతరం లబ్ధిదారుల ఫోన్ నుంచి 8296082960 నంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చారు. ఇళ్లకు మా నమ్మకం నువ్వే జగనన్న అనే స్టిక్కర్‌ను అతికించారు. అనంతరం నానాజీ, అప్పలరాజు, గొర్ల గోవిందు తదితరులు మాట్లాడుతూ జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ ఫలాలు ప్రతి గడపలోను ఉన్నాయన్నారు. ప్రజలంతా మళ్లీ జగనన్న ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నారన్నారు.



డొంకాడలో ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న వైస్ ఎంపీపీ నానాజీ

ఆధార్ అనుసంధానం చేయాలి

నక్కపల్లి : ఆయుష్మాన్ భారత్ కార్డ్సుకు ఆధార్ కార్డులు అనుసంధానం చేయాలని ఎంపీడీవో సీతారామరాజు కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఏఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ వర్కర్లు, మహిళా పోలీసులతో సమీక్ష నిర్వహించారు.

గర్భిణులు, 0-5 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు 6-19 ఏళ్ల పిల్లల వివరాలు సర్వే చేసి వారి వివరాలు ఆధార్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. వచ్చే శుక్రవారం నాటికి ఈ కార్యక్రమం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ సర్వే విధిగా నిర్వహించాలన్నారు. సచివాలయాల్లో కలెక్టర్ ఆదేశించిన అన్ని పనులు నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్‌కార్డులకు ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ఓటరు కార్డులకు కూడా ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ప్రతి పథకానికి ఆధార్ కార్డు తప్పని సరి అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మరమ్మతులు చేపట్టడానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీసం నానాజీ, ఈవోపీఆర్‌డీ వెంకటనారాయణ, సీడీపీవో శ్రీవిద్య, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న ఎంపీడీవో

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎస్.రాయవరం : ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు మైలారు శ్రీనివాసరావు అన్నారు. చిన గుమ్ములూరు గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని పార్టీ నాయకులు మంగళవారం ఉత్సాహంతో నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. గత ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం మధ్య వ్యత్యాసం అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని దీవిస్తారా అని అడిగారు. పేద కుటుంబాల్లో ఉన్న వారికి పిలిచి పథకాలు ఇచ్చిన నేత జగన్ మోహన్‌రెడ్డి అని లబ్ధిదారులు సమాధానం ఇచ్చారు. పార్టీ నాయకుల సమక్షంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పినపాల ప్రసాద్ పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

ఘనంగా పోలమాంబిక, ముసిలితల్లి జాతర

అనకాపల్లిటౌన్ : స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ దరి పోలమాంబిక అమ్మవారి జాతర మంగళవారం రాత్రి ఘనంగా జరిగింది. అమ్మవారిని 82, 83వ వార్డుల కార్పొరేటర్లు మందపాటి సునీత, జానకిరామరాజు, జాజుల ప్రసన్నలక్ష్మి, రమేష్ దంపతులు దర్శించుకుని, పూజలు చేశారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు, రెల్లికుల సంక్షేమ సంఘం సభ్యులు సునీత, ప్రసన్నలక్ష్మి దంపతులను సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. జాతీయ రహదారిలోని ముసిలితల్లి అమ్మవారి పండగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వీనర్ మళ్ల సురేంద్రలు దర్శించుకుని, పూజలు చేశారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న కార్పొరేటర్లు

సచివాలయాల్లో ఆధార్ శిబిరాలు

కశింకోట : మండలంలోని పలు సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ అప్‌డేట్ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కాంకి అప్పారావు తెలిపారు. బుధవారం తాళ్లపాలెం-2, బయ్యవరం, ఉగ్గినపాలెం, 20న తాళ్లపాలెం-2, తేగాడ, జమాదులపాలెం, 26, 27 తేదీల్లో ఏఎస్ పేట, వెదురుపర్తి, చింతలపాలెం, జెట్టపురెడ్డితుని సచివాలయాల పరిధిలోని వారికి ఆధార్ అప్‌డేట్ చేస్తారని పేర్కొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాయకరావుపేట డివిజన్ :
9951602901
Office mail : sakshiadvtvsp@gmail.com